తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
03 జనవరి 2026
పేజీలు : 8



# గ్రామాలలో పారిశుధ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై అసిస్టెంట్ ఇంజనీర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- ఎన్నికలు ముగిసిన 45 రోజులలో అభ్యర్థులు ఎన్నికల వివరాలు సమర్పించాలి
- ఉపాధి హామీ పనులు , ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,జనవరి 02(జనంసాక్షి) :** గ్రామాలలో పారిశుధ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉపాధి హామీ పనులు , ఇందిరమ్మ ఇండ్ల , ఇందిరమ్మ ఇండ్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి సాంకేతిక సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించామని, ఏఈ లు ఇండ్ల గ్రౌండింగ్ పై అధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఇండ్ల నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పీడీ హౌసింగ్ కు రిపోర్ట్ పంపాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి నరేగా చెల్లింపులు సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. నరేగా సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల పనులు వివరాలు వెంటనే నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. నరేగా సిబ్బంది అటెండెన్స్ పక్కగా నమోదు చేయాలని అన్నారు.పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు 45 రోజుల లోగా ఎన్నికల వ్యయ వివరాలు సమర్పించాల్సి ఉంటుందని లేని పక్షంలో అభ్యర్థి పై అనర్హత వేటు పడే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. గెలుపోటములతో సంబంధం లేకుండా పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన ప్రతి ఒక్కరు ఎన్నికలు ముగిసిన 45 రోజుల లోపు ఎన్నికల వివరాలను సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణకు మండల పంచాయతీ అధికారులు బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

గ్రామాలలో ఓపెన్ ప్రదేశాలలో చెత్త ఉండడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. పంచాయతీలలో అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణం జరిగితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులను విధుల నుంచి తొలగించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

గ్రామాల పరిధిలో అక్రమ నిర్మాణాలు జర్గకుండా చూడడం పంచాయతీ కార్యదర్శుల బాధ్యతని కలెక్టర్ తెలిపారు. అక్రమ నిర్మాణాలకు ఎటువంటి విద్యుత్, త్రాగు నీటి కనెక్షన్లు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. గ్రామాలలో ఎక్కడైనా త్రాగునీటి సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాల్లో వాచ్ అండ్ వార్డ్ నిధులు ఎవరికి మంజూరు చేస్తున్నాం, అక్కడ మొక్కలు ఎన్ని పెరుగుతున్నాయి వంటి అంశాలను పరిశీలించాలని అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని , జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపిడీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



5లో

## తప్పుల తడకగా కార్పొరేషన్ ముసాయిదా ఓటర్ల జాబితా..

## విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రం మార్పిడి! ప్రజలు గమనించాలి!



**సుల్తానాబాద్, జనవరి 02 (జనంసాక్షి)** విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రం గత కొంతకాలంగా,పూసాల రోడ్డులో ఉండగా, నేడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్నటువంటి కరెంటు కార్యాలయంలోకి మార్చినట్లు కరెంటు ఏఈ కిషోర్ తెలిపారు. విద్యుత్ చార్జీలు చెల్లించాలను కుంటున్న వినియోగదారులు నూతనంగా ఏర్పాటుచేసిన కరెంట్ కార్యాలయం లోకి వెళ్లి చెల్లించాలని సూచించారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో వేడుకలు..

రామగుండం, జనంసాక్షి :
అంతర్గాం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ తూమ్ రవీందర్‌పటేల్ చేతుల మీదుగా కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.నూతన సంవత్సరంలో నూతనోత్సాహంతో ముందుకు సాగాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ గుంట రమేష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## కరీంనగర్ లో టిసిఎన్జీవోస్ జిల్లా సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

- సంఘం అధ్యక్షులు గా సర్దార్ ప్రీత్ పాల్ సింగ్, కార్యదర్శిగా సల్వాజి తిరుమల్ రావు ఎన్నిక



**కరీంనగర్, జనవరి 02 (జనంసాక్షి) :** కో–ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న కరీంనగర్ జిల్లా టిసిఎన్జీవోస్ (కో–ఆపరేటివ్ డిపార్ట్మెంట్) ఉద్యోగుల సంఘం ఎన్నికలు శుక్రవారం రోజు స్థానిక టీఎన్జీవోల సంఘం భవనంలో ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి. ఉద్యోగుల మధ్య ఐక్యత, సమన్వయం పెంపొందించడం, ప్రభుత్వ విధానాల అమలులో మరింత బలోపేతంగా పనిచేయడమే సంఘం ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా టీఎన్జీవోల సంఘం కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తించగా, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రజా స్వామ్యబద్ధంగా, ఎటువంటి భేదా భిప్రాయాలు లేకుండా ప్రశాంతంగా పూర్తయ్యింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గా సర్దార్ ప్రీత్ పాల్ సింగ్, కార్యదర్శిగా సల్వాజి తిరుమల్ రావు, సహాధ్యక్షులుగా రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, కో–ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యలను టీఎన్జీవోల సంఘం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, ఉద్యోగ భద్రత, పదోన్నతులు, పని పరిస్థితుల మెరుగుదల కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు జలాలొద్దీన్ అక్బర్ హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ, టిసిఎన్జీవోస్ సంఘం ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, రాష్ట్ర స్థాయిలో టీఎన్జీవోల సంఘంతో కలిసి సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో–ఆపరేటివ్ డిపార్ట్మెంట్ నాయకులు మనోజ్, కావ్య, సాజిద్, రఫీకా, వనజ, రమ్య, తహసీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగాగనవేనినందిని యాదవ్



**మల్లాపూర్, జనవరి 02,(జనంసాక్షి)** మండల బిఆర్ఎస్ ఉప సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుల, మల్లాపూర్ మండల బిఆర్ఎస్ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు గా రేగుంట గ్రామ ఉప సర్పంచ్ గనవేని నందిని మల్లేష్ యాదవ్ ను ఎన్నిక చేసేందుకు మేము అనగా మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాల ఉప సర్పంచ్ ల అందరం కలిసి సమిష్టిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసేందుకు తీర్మానం చేయడం జరిగింది, నేటి నుంచి మల్లాపూర్ మండల ఉప సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులుగా గనవేణి నందిని మల్లేష్ యాదవ్ కొనసాగనున్నారు ఉపాధ్యక్షులుగా మద్దేలా నరసయ్య, పనాస వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా జగ్గల గంగాధర్ లను ఎన్నుకున్నారు, పలు గ్రామాల ఉప సర్పంచులందరం కలిసి ఏక గ్రీవంగా తీసుకున్న నిర్ణయం ఇట్టి నిర్ణయానికి తమందరం కట్టుబడి ఉన్నాం.హుస్సేన్ నగర్ గ్రామం :షేక్ మౌలానా,రాఘవపేట్ ఉపసర్పంచ్ :మద్దేలనర్సయ్య,ఓబులాపూర్ :ప్రవళిక విజయ్, ఓబులాపూర్ తండా :భూక్యా సంగీత అర్జున్,కొత్త ధాంరాజ్ పల్లి :బద్దం హరీష్,వాల్గొండ పానసా : వెంకట స్వామి,గుండంపల్లి : జగ్గుల గంగాధర్,నడికుడా :శేఖర్ మారుతీ ఈ కార్యక్రమంలో..రాఘవపేట్ సర్పంచ్ తోట శ్రీనివాస్ మరియు (మాజీ జెడ్పిటిసి) సభ్యులు డీలర్ మల్లన్న, కాడిపల్లి సరోజ ఆదిరెడ్డి (మాజీ ఎంపీపీ ), ఏనుగు రాంరెడ్డి మాజీ ఎంపీటీసీఈరాదు మహేష్,ఏలేటి మహేష్ రెడ్డి, సిద్ద బాలరాజ్,షేక్ ముస్తాక్, దారిశెట్టి చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## మల్లాపూర్ మండల ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గడ్డం సోమా రెడ్డి



**మల్లాపూర్, జనవరి 02,(జనంసాక్షి)** మండలంలోని ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్ష ఎన్నిక శుక్రవారం రోజున స్థానిక మార్కెట్ యార్డ్ దగ్గర నిర్వహించిన ఉప సర్పంచ్ ఫోరమ్ ఎన్నిక లో అధ్యక్షులు గా మల్లాపూర్ ఉప సర్పంచ్ గడ్డం సోమా రెడ్డి, ఉప అధ్యక్షులు గా బాలసాని ప్రణయ్ చిట్టాపూర్, ప్రధాన కార్యదర్శి వాల్గొండ తండా,రొడ్డ హారిక రాజకుమార్ వేంపల్లి, కార్యదర్శి వంగ పోతాయ్య కార్యదర్శి,ముత్యంపెట్ కార్యదర్శి తోట రాజ్ కుమార్ గొర్రెపల్లి, ఇట్టి కార్యక్రమం లో వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పెద్ద చెరువును పరిశీలించిన సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి



**ముస్తాబాద్ జనవరి 02( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని పెద్ద చెరువును నీటిపారుదల శాఖ అధికారులు డి ఈ రవికుమార్, ఏ.ఈ లతో గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, పెద్ద చెరువు కట్ట సమస్యలను మరమ్మతు పనులను, నీటి ప్రభావం లో ఉన్న అడ్డంకులు రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పనులు చేపట్టి సాగు నుండి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు సూచించడం జరిగింది. గ్రామ అభివృద్ధి రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా అధికారతో కలిసి పని చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తలారి గోండయ్య, శీలం వెంకటేష్ ఉన్నారు

## వ్యవసాయ పంట పొలాల్లో కొండచిలువ కలకలం

**వీణవంక జనవరి 2 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ శివారులోని పెద్ద మోరి సమీపాన రైతు వ్యవసాయ పంట పొలంలో సుమారు 6 ఫీట్ల పొడుగు కలిగి కొండచిలువ కలకలం సృష్టించింది.రైతు సోదరులు పంట పొలాల్లో బిజీగా ఉన్న సమయంలో ఓడ్లు చెక్కుతుండగా ఒక్కసారిగా పార కొండచిలువపై పడగా,రైతు చాకచక్యంగా కొండచిలువ అని భావించి,వెంటనే సమీపంలో రైతులకు తెలియజేసి,బయట రోడ్డుపై వేయడం జరిగింది.రైతు మాట్లాడుతూ... పొలంలో ఓడ్లు చెక్కుతుండగా, వ్యవసాయ పొలం ఒడ్డు వెంట ఉన్న కొండచిలువ పారతో ఒడ్డును చెక్కుతుండగా,ఒకసారి బయటకు వచ్చిందని,దాన్ని గమనించి రైతు వెంటనే రోడ్డుపై వేయడం జరిగిందని, అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొండచిలువలు వ్యవసాయ పొలాల్లో చేరి,రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని అన్నారు.

## తీవ్ర అనారోగ్యంతో పత్రికా విలేకరి ఆపరేషన్‌కు రూ.10 లక్షలు అవసరం ఆర్థిక సహాయం చేయాలని విన్నపం



**బోయిన్ పల్లి జనవరి 02 (జనం సాక్షి)**బోయిన్‌పల్లి మండలానికి చెందిన వార్త దినపత్రిక విలేకరి పెంతల సంపత్ గత 20 రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కడుపులో తీవ్రమైన గ్యాస్ట్రో సమస్య ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు.కరీంనగర్ జిల్లా మంచిర్యాల చౌరస్తాలోని ఎస్ఎస్ఆర్ఆర్ హాస్పిటల్ వైద్యులు అత్యవసరంగా శస్త్రచికిత్స అవసరమని, దీనికి సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు.అయితే, ఆపరేషన్‌కు కావాల్సిన భారీ వైద్య ఖర్చులను భరించలేని స్థితిలో ఉన్న పెంతల సంపత్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కష్ట సమయంలో దాతలు, ప్రజాప్రతినిధులు, మిత్రులు, సహృదయులు ఎవరైనా ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. గూగుల్ పే నంబర్ 98490 56295

## మండల విద్యాధికారి చేత టిజిపి ఈటిఏ క్యాలెండర్ ఆవిష్కరణ



**ముస్తాబాద్ జనవరి 02 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి చేతుల మీదుగా టి జి పి ఈ టి ఏ (తెలంగాణ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల సంఘం) రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ క్యాలెండర్ ను జడ్పీహెచ్ఎస్ ముస్తాబాద్ పాఠశాలలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ, ఉపాధ్యాయ సంఘాలు విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు బి. పరశురాములు, ఎ. రాజశేఖర్, టి. శ్యాంసుందర్, డి. నరేష్ లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాహనాల నిలుపు సముదాయ షెడ్డును ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 2 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలోని వాహన విభాగంలో నూతనంగా నిర్మించిన వాహనాల నిలుపు సముదాయ షెడ్డును జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న పోలీస్ వాహనాలు ఎల్లవేళలా సిద్ధంగా ఉండేలా, క్రమబద్ధంగా నిలిపివుంచే ఉద్దేశ్యంతోమరియు ఈ వాహనాలు వర్షం, ఎండ వంటి వాతావరణ ప్రభావాలకు లోనుకాకుండా భద్రంగా ఉండే విధంగా ఈ షెడ్డును నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ వాహనాలు తక్షణమే అందుబాటులో ఉండటం చాలా ముఖ్యమని, అందుకే ఈ వాహనాల నిలుపు సముదాయ షెడ్డును ఏర్పాటు చేసుకొని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ చర్య వల్ల పోలీస్ స్పందన వేగం మరింత పెరిగి, ప్రజలకు త్వరితగతిన మరియు సమర్థవంతమైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నర్సింహారెడ్డి, మోటర్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, ఆర్ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అబాకస్‌లో రాష్ట్ర స్థాయికి శ్రీ భాషిత విద్యార్థులు ఎంపిక



**ఆర్మూర్, జనవరి 2 (జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు అబాకస్ పోటీలలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా ఉందని కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ అన్నారు. జిల్లా స్థాయి అబాకస్ పోటీలలో పాఠశాల విద్యార్థులు నాలుగవ తరగతి వి.రిశ్విత్, ఐదవ తరగతి బి.భూమేష్ అత్యుత్తమ ప్రతిభను కనబరచి ఘనత సాధించారు. బి.దీక్ష ఎస్.కౌశిక్, నయాన్ష్, పి.వైషిత, డి.హన్సిక ల కు కన్సోలేషన్ బహుమతులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్, ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యలో ఆగిన అంగనవాడి భవనం



**ముస్తాబాద్ జనవరి 02( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గత నాలుగు సంవత్సరాల క్రితం అంగనవాడి భవనాన్ని పనులు ప్రారంభించి మధ్యలోనే వదిలేసిన కాంట్రాక్టర్లు , ప్రభుత్వ అధికారులు అటువైపు చూడలేదు, అంగన్వాడి కేంద్రాలు మండలంలోని కిరాయికి రూములలో వెలదిస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని ఆగిపోయిన అంగన్వాడి కేంద్రాలను పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు,

## ట్రైబల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు ప్రజాప్రతినిధులు



**రుద్రంగి జనవరి 2 (జనం సాక్షి)** రుద్రంగి మండలంలోని ఉమ్మడి మానాలలో నిర్మిస్తున్నట్రైబల్ స్కూల్ ను శుక్రవారం సందర్శించిన ట్రైబుల్ ఈ.ఈ,ఏ.ఈ ట్రైబల్ స్కూల్ ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ ఉమ్మడి మానాల సర్పంచులు కాంట్రాక్టర్ తో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు కాంట్రాక్టర్ ను పాఠశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ మాట్లాడుతూ మార్చి 31 లోగా నిర్మాణ పనులు పూర్తి చేస్తానని తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్, మరియు ఉమ్మడి మానాల సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ని సన్మానించిన గౌరీ పుత్ర ముదిరాజ్ సంఘం



**ముస్తాబాద్ జనవరి 02 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం పోతుగల్ గౌరీ పుత్ర ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోతుగల్ గ్రామ సర్పంచ్, పెద్ది గారి యాదమ్మ శ్రీనివాసును, ఉపసర్పంచ్ కోల కృష్ణ ను,వార్డు సభ్యులకు సన్మానం కార్యక్రమం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 2 (జనం సాక్షి)**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు జిల్లా అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో శుక్రవారం పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కొత్త సంవత్సరంలో జిల్లాలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జెడ్పీ సీఈఓ చందర్, సిపిఓ రఘునందన్, డిపిఆర్ఓ తిరుమల, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, డి ఎం శ్రీకాంత్,హార్టికల్చర్ జ్యోతి, టఎబిసీ వెంకటేశ్వర గౌడ్, పిడి మెప్మ శ్రీధర్ రెడ్డి, టవనీ రాజు, ఎస్సీ కార్పొరేషన్ వెంకటేశ్వర్లు, భూగర్భ జల శాఖ సతీష్, పిడి హౌసింగ్ విజయ పాల్ రెడ్డి, ఇండస్ట్రియల్ లాలూ, బిసి కార్పొరేషన్ , జయరాజ్, ఆడిట్ అధికారి రామకృష్ణ, ఉన్నారు.

# కాంట్రాక్టర్ పనులకు మున్సిపల్ బోర్ వాడకం

**ఆర్మూర్, జనవరి 2 ( జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణంలోని కొటార్ మూర్ చెరువు వద్ద గల పార్క్ లో ఉన్న మున్సిపల్ కు చెందిన బోర్ నుంచి కాంట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకెళ్తున్నారు. పట్టణంలోని సిద్దుల గుట్ట వెనుక గల 63వ జాతీయ రహదారిపై కాంట్రాక్టర్ డివైడర్ ను నిర్మిస్తున్నారు. రోడ్డు మధ్యలో డివైడర్ ను నిర్మిస్తున్న కాంట్రాక్టర్ వాస్తవానికి సొంత డబ్బులతో వాటర్ ట్యాంకుల ద్వారా నీరు తెప్పించుకొని నిర్మాణ పనులు చేయాలి. నిర్మాణం తర్వాత డివైడర్ ను వాటర్ క్యూరింగ్ చేయడానికి కాంట్రాక్టర్ తన సొంత డబ్బులతో ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకురావాలి. అయితే కాంట్రాక్టర్ అక్రమంగా మున్సిపల్ కు చెందిన పార్క్ లోని బోర్ నుంచి ట్యాంకర్ లను నింపుకుంటున్నారు. కోటార్ మూర్ లోని పార్క్ వద్ద గల బోర్ నుంచి మూడు ట్యాంకర్ల ద్వారా అక్రమంగా డివైడర్ల కోసమని కాంట్రాక్టర్ నీటిని తరలిస్తుండగా స్థానికులు గమనించి ఫిర్యాదులు చేశారు. పార్కు బోర్ నుంచి ట్యాంకర్ల ద్వారా కాంట్రాక్టర్ నీటిని తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న విలేకరులు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా ట్యాంకర్ల ద్వారా నీటిని తరలిస్తున్న దృశ్యాలను చిత్రీకరించారు.



తాము మున్సిపాలిటీకి చెందిన డివైడర్ నిర్మాణ పనులు చేస్తున్నాం కాబట్టి మున్సిపల్ బోర్డు నుంచి నీటిని తరలించవచ్చని అక్కడ ఉన్నవారు చెప్పారు. కాంట్రాక్టర్ డివైడర్ కోసం టెండర్ వేసి నిర్మాణం పనులు తీసుకున్నందున కాంట్రాక్టర్ ద్వారా నీటిని తెచ్చి క్యూరింగ్ చేయాలి తప్ప మున్సిపల్ బోరును వాడవద్దని ఇలా వాడడం అక్రమమని స్థానికులు పేర్కొన్నారు.

## సమీకృత విద్యార్థినిలతో నూతన సంవత్సర వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 2 (జనం సాక్షి)**నూతన సంవత్సరనీ సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సమీకృత బాలికల వసతిగృహం విద్యార్థినులు జిల్లా కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తమ సహచరులతో స్వయ ంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ కి అందజేశారు. విద్యార్థినుల శుభాకాంక్షలను కలెక్టర్ ఆనందంగా స్వీకరించి, నూతన సంవత్సరంలో వారు విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాం క్షించారు. ఇట్టి కార్యక్రమం నందు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పి. వెంకటేష్ , వసతిగృహ విద్యార్థినులు పాల్గొన్నారు.

## బోయికాలనీలో విద్యుత్ సమస్యను పరిశీలించిన సర్పంచ్



**బోధన్, జనవరి 2 ( జనం సాక్షి ) :** బోధన్ మండలం ఆమ్దాపూర్ గ్రామంలోని బోయి కాలనీలో విద్యుత్ సమస్యను శుక్రవారం గ్రామ సర్పంచ్ పోరెడ్డి గంగాధర్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పోరెడ్డి గంగాధర్ ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలోని బోయి కాలనీలో విద్యుత్ అంతరాయంకు సంబంధించి స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ ను అందించేవిధంగా విద్యుత్ అధికారులు రాజుతో పాటు టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, సంజీవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొర్ర పల్లెన్న అధ్వర్యంలో కాలనీలోనిసమస్యలనుపరిష్కరించేందుకుప్రణాళికలను రూపొందించారు.

## రవీందర్ రావు ను సన్మానించిన దమ్మన్నపేట బిఆర్ఎస్ నాయకులు



**గంభీరావుపేట జనవరి 02 (జనం సాక్షి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట నూతన సర్పంచ్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం రోజు నాస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావును ఆత్మీయంగా శాలువాతో సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ను రవీందర్రావు గత 20 సంవత్సరాలుగా ఎనలేని సేవ చేశారని ఆయన చేసినటువంటి సహకార సొసైటీలకు తీరని బంధం ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో దమ్మన్నపేట నూతన సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ హనుమంత రెడ్డి బిఆర్ఎస్ గ్రామ శాఖఅధ్యక్షులు వేణు, మాజీ సర్పంచ్ చంద్రమౌళి మాజీ డైరెక్టర్ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత వారోత్సవారా సందర్భంగా కరపత్రాల ఆవిష్కరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 2 (జనం సాక్షి)**శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గారు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భముగా కరపత్రాలు, పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను విధిగా పాటించాలని సూచించారు. ఈ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో రవాణా శాఖ తరుపున పాఠశాల విద్యార్థులకు రహదారి నియమాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమములో అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కే నరసింహ రెడ్డి, జిల్లా రవాణా అధికారి జే. శ్రీనివాస్ తో పాటు, సహాయక మోటార్ , ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, మరియు హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

## చెరువు కట్టపై ట్యాంక్ బండ్ ను ఏర్పాటు చేయాలి

### జాన్కంపేట్ పాలకవర్గం తీర్మాణం



**ఎడపల్లి, జనవరి 2 ( జనంసాక్షి ) :** జాన్కంపేట్ గ్రామ శివారులోని చెరువు కట్టపై ట్యాంక్ బండ్ ను ఏర్పాటు చేయాలని శుక్రవారం జరిగిన జాన్కంపేట్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. నేడు జరిగిన గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం సర్పంచ్ సుంచనకోట అనురాధ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మొదటి తీర్మానంగా గ్రామ చివరిలోని ఊరి చెరువు కట్టపై ట్యాంక్ బండ్ ను ఏర్పాటు చేయుటకు తీర్మానం చేశారు. అలాగే గ్రామ పంచాయతి నూతన భవనాన్ని నిర్మించేందుకు తీర్మానం చేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం నీటిఎద్దడి ఇబ్బందులు లేకుండా చూడాలని పాలకొరక సభ్యులు పాలకవర్గ సభ్యులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ నీలం కృష్ణ, పంచాయతి కార్యదర్శి సందీప్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ



**బోయిన్ పల్లి జనవరి 02 (జనం సాక్షి)**కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీకారం చుట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బోయిన్పల్లి మండలం మానవాడ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి సైకిళ్లు అందించడమే తమ సంకల్పమని తెలిపారు. అలాగే స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం కూడా బండి సంజయ్ కుమార్ లక్ష్యమని పేర్కొన్నారు. సర్కారు బడుల విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి, ఉన్నత శిఖరాలను అధిరోహించేలా వారి భవితను తీర్చిదిద్దడమే తమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ మానవాడ సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఉదారి నర్సింహచారి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని దేవిక, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుడు రామచంద్రం, ఉపసర్పంచ్ జనగం బాలయ్య, సారంపల్లి రాజు, ఇల్లందుల పరశురామ్, జనగం పరశురామ్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన నూతన సర్పంచ్



**ముత్తారం జనవరి 02( జనంసాక్షి)**ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామ నూతనంగా బాధ్యతలు తీసుకున్న సర్పంచ్ గ్రామాన్ని అన్ని రంగలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని స్థానిక సర్పంచ్ రాపెల్లి రాజయ్య శుక్రవారం అన్నారు. సర్పంచ్ బాధ్యతలు తీసుకున్న కొన్ని రోజులకే గ్రామ శివారులోని ఆదర్శ పాఠశాలను పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో పాటు కలసి మధ్యాహ్న భోజన్నన్ని విద్యార్థులతో కలసి అక్కడే భోజనం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అందించే ప్రతి ఒక్కటి అందించేలా చూడలని ఉపాధ్యాయులకు సూచించారు. అదే విదంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యత తో కూడిన భోజనన్ని అందించాల్ని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ఐ టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. దింతో పాటు గ్రామంలో ఉన్న ప్రజలకు ప్రతి రోజు అందుబాటులో ఉండి గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం పాఠశాలను సందర్శించడానికి వచ్చిన నూతన సర్పంచ్ రాపెల్లి రాజయ్యను పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సంతోష్ కుమార్,నాయకులు చిందం సదానందం,శేరాలు ఉపాధ్యాయులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# భీమేశ్వరాలయ భక్తుల కోసం వైద్య శిబిరం ప్రారంభం

## మహాశివరాత్రి, జాతర నేపథ్యంలో భక్తులకు అందుబాటులో వైద్య సేవలు

**వేములవాడ, జనవరి 2(జనంసాక్షి):** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం సమ్మక్క–సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో పాటు, త్వరలో రానున్న మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర?యం తీసుకున్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జాతరల సమయంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా, తక్షణమే స్పందించి ప్రాథమిక చికిత్స అందించేలా ఇక్కడ వైద్య బ ృందాలు అందుబాటులో ఉండనున్నాయి. భక్తులకు ఎండదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులతో పాటు నిరంతర వైద్య పర్యవేక్షణ ఉంటుందని అధికారులు తెలిపారు. భక్తుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ముందస్తుగా ఈ ఏర్పాట్లు చేసినందుకు స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు తమకు ఏవైనా ఆరోగ్య ఇబ్బందులు ఎదురైనప్పుడు ఈ శిబిరాన్ని సందర్శించి వైద్య సేవలు పొందాలని సూచించారు.




# వికలాంగుల వృద్ధులు వితంతుల చేయూత



**పెన్షన్ దారుల పెన్షన్ రేవంత్ రెడ్డి**
**సర్కారు వెంటనే పెంచాలి**
**ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల ఇన్చార్జి**
**అంబాల నరేష్ మాదిగ**

**సుల్తానాబాద్,జనవరి 02(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము తమ ఎన్నికల మేనిఫెస్టో లో వృద్ధులకు వితంతువులకు, వికలాంగులకు ఉన్నదాంట్లో రెట్టింపు చేస్తామని మాట ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల ఇన్చార్జి అంబాల నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ పెంపు విషయంలో జాప్యం చేయడం ఏమాత్రం సరికాదని, చేయూత పెన్షన్ దారుల ఆగ్రహానికి గురికాకముందే వృద్ధులకు 4000 రూపాయలు, వితంతులకు 4000 రూపాయలు,గీత కార్మికులకు బీడి కార్మికులకు 4000 రూపాయలు,వికలాంగులకు 6000 చెల్లించి 20 నెలల బకాయి ని కూడా వెంటనే మంజూరు చేసి వృద్ధుల వితంతువుల వికలాంగుల అభిమానాన్ని అభిమానాన్ని చూరగొనాలని అంబాల నరేష్ మాదిగ కోరారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి..

✧ ప్రభుత్వ చేతగాని పాలన ప్రజల్లోకి తీసుకెళ్లాలి.. ✧రామగుండంలో డైవర్షన్ పాలిటిక్స్..
✧ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి.. ✧ బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్..



**గోదావరిఖని, జనంసాక్షి :** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని..కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని పరిపాలన ప్రజల్లోకి తీసుకెళ్లాలని రామగుండం కార్పొరేషన్‌పై గులాబీ జెండా ఎగురాలని..గులాబీ సైనికులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ దిశానిర్దేశం చేశారు. యైటింక్లయిన్‌కాలనీలో బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు గులాబీ సైనికులు సిద్ధం కావాలని, త్వరలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పిలుపునిచ్చారు.అబద్ధపు హామీలకు రెండేళ్ల రేవంత్ సర్కార్ చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. నాడు జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను తొలి సీఎం కేసీఆర్ పట్టుబట్టి కారుణ్య నియామకం ద్వారా మళ్లీ అమలు చేయించి సింగరేణి సంస్థకు పురుడు పోశాడని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం కారుణ్య నియామకాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు.అమలు కానీ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి విధ్వంస పాలనతో రెండేళ్లు గడిపిందని, ఈ రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. రామగుండంలో ఈ రెండేళ్లలో జరిగిన అభివ ృద్ధి ఏమిటో చెప్పుకోలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. రామగుండం కార్పొరేషన్ కు త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి అనుకూలమైన ఓట్లను చీల్చేందుకు అధికారం అడ్డుపెట్టుకొని కుట్రలు చేస్తున్నారని,ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు కార్యకర్తలు బాధ్యత తీసుకొని ప్రజల్లోకి వెళ్లి వివరించాలని సూచించారు.ఈనెల 10వ తేదీన మరొకసారి సమావేశమై ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ముందుకు వెళ్లే విధానాలపై కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు.ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, ఇక్కడ రెండేళ్లుగా సాగుతున్న విధ్వంస పాలనకు చరమగీతం పాడాలన్నారు. అధికార బలం, ధన బలంతో ఓట్లను కొనేందుకు ప్రయత్నాలు చేస్తారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, ఈ విషయంలో కార్యకర్తలు సైనికుల పనిచేసి రామగుండం కార్పొరేషన్‌లో గులాబీ జెండా ఎగిరేల కష్టపడి పనిచేయాలన్నారు.వారి వైఫల్యాలే మన విజయానికి బాట వేస్తాయని భరోసాగా చెప్పారు. 8 వ కాలనీ బీ.ఆర్.ఎస్ ?పార్టీపట్టణ అధ్యక్షుడు మేడి సదానందం అధ్యక్షతనా జరిగిన సమావేశంలో మాజీ కార్పొరేటర్లు మండల కిషన్ రెడ్డి, కొంద్ర స్టాలిన్‌గౌడ్,బాదె అంజలిదేవి, నాయకులు పులి రాకేష్, గూడెల్లి రామచందర్, నారాయణదాసు మారుతి, ముత్యాల గౌడ్, కుమార్‌నాయక్, ముక్కెర మొగిలి, దాసరి రాజమౌళి, బాలరాజు, సుజాత, స్వరూప, రోజా, రవి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ చొరవతో కొండగట్టు అభివృద్ధికి రూ.35 కోట్లు

## నేడు అంజన్న సన్నిధిలో శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొండ దేవయ్య పిలుపు



**వేములవాడ (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివ ృద్ధి కోసం జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ చూపి టీటీడీ ద్వారా 35 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం శుభసూచకమని డా. కొండ దేవయ్య పటేల్ అన్నారు. శనివారం కొండగట్టుకు విచ్చేస్తున్న పవన్ కళ్యాణ్ ఈ నిధులతో చేపట్టనున్న అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కొండగట్టు అంజన్నపై ఉన్న భక్తితో, ఆలయ పునర్నిర్మాణం, భక్తుల సౌకర్యార్థం టిటిడి నుండి నిధులు మంజూరు చేయించారని కొనియాడారు. శనివారం జరగనున్న శంకుస్థాపన మహోత్సవానికి భక్తులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పర్యటన నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, పార్కింగ్, భద్రత ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులను కోరారు. ముఖ్యంగా మున్నూరు కాపు, బీసీ జేఏసీ తరపున పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. వెనుకబడిన వర్గాల సాధికారతతో పాటు ఆధ్యాత్మిక క్షేత్రాల అభివ ృద్ధికి పవన్ కళ్యాణ్ చేస్తున్న క ృషి అభినందనీయమన్నారు. జనసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ సమన్వయంతో పార్టీ శ్రేణులు, వివిధ సంఘాల నాయకులు సమిష్టిగా క ృషి చేసి ఈ పర్యటనను విజయవంతం చేయాలని కొండ దేవయ్య పటేల్ కోరారు.

# యూరియా కొరత లేదు!

○ రైతులందరూ యాప్ డౌన్లోడ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలి!
○ ప్రత్యేక అధికారి మహమ్మద్ ముఫాషిన్ అహ్మద్!



**సుల్తానాబాద్, జనవరి 02 (జనంసాక్షి) :** మండలంలోని చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సహకార సంఘ పరిధిలోని రైతులందరూ యాప్ డౌన్లోడ్ చేసుకొని యూరియాను సద్వినియోగం చేసుకోవాలని చిన్నకల్వల సహకార సంఘం ప్రత్యేక అధికారి మహమ్మద్ ముఫాసిన్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం చిన్నకల్వల సహకార సంఘ గోదాంలో ఉన్నటువంటి 900 యూరియా బస్తాల స్టాక్ ఉండగా, యాప్ డౌన్లోడ్ చేసుకున్న రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, మహమ్మద్ ముఫాసిన్ అహ్మద్,మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు యాప్ తో, రైతులకు ఎలాంటి,ఇబ్బందులు లేకుండా సులభతరంగా ఉందన్నారు. సంఘ పరిధిలో 900 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని సంఘ పరిధిలోని ప్రతి ఒక్క రైతు యాప్ డౌన్లోడ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యూరియా లేదన్న ఆందోళన అవసరం లేదని తెలిపారు. సంఘ పరిధిలోని రైతులందరూ, త్వరితగతిన యాప్ ద్వారా పొందాలన్నారు. ప్రత్యేక అధికారి వెంట సంఘ సీఈవో వల్ల కొండ రమేష్ తో పాటు సంఘ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## క్యాడర్ దివ్యాంగుల పాఠశాలను సందర్శించిన ఆపరేషన్ స్మైల్ బృందం




**సుల్తానాబాద్,జనవరి 02 (జనంసాక్షి) :** ఆపరేషన్ స్మైల్ లో భాగంగా శుక్రవారం ఆపరేషన్ స్మైల్ టీం సభ్యులు ఎస్సై వేణుగోపాల్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని క్యాడర్ దివ్యాంగుల పాఠశాలను సందర్శించి దివ్యాంగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ హేమ, చైల్డ్ ప్రొటెక్షన్ సభ్యులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కష్టించి పనిచేసి ఉన్నత స్థాయిలో సేవలు అందిస్తున్న పెద్దపల్లి జిల్లా ప్రతి ఉద్యోగులు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను టీఎన్జీవో సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు**



**పెద్దపల్లి,జనవరి 02(జనంసాక్షి) :**
2025 సంవత్సరం ముగించుకుని నూతన ఆశలతో 2026 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంలో పెద్దపల్లి జిల్లా టిఎన్జీఓ సంఘం సభ్యులు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ శ్రీ కోయ శ్రీ హర్ష ని కలిసి పుష్పగుచ్ఛంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గత సంవత్సరం పెద్దపల్లి జిల్లా ఉద్యోగు లందరూ కలసికట్టుగా పని చేసి ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందదానికి కృషి చేశారని, ఈ సంవత్సరం కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించి పెద్దపల్లి జిల్లాను ఆదర్శంగా ముందు వరుసలో ఉంచాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు మరియు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జే ఏ సీ చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేస్తూ విద్య, వైద్య రంగాల్లో జిల్లాను ముందు ఉంచి ప్రజలకు ఉన్నత విద్యా సౌకర్యాలు, వైద్య సదుపాయాలు కల్పిస్తూ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి అహర్నిశలు కృషి చేసే కలెక్టర్ మన జిల్లాకి ఉండటం అదృష్ట కరమని,అదే విధంగా అన్ని డిపార్ట్మెంట్ ల ఉద్యోగులు కూడా కష్టించి పనిచేసి ఉన్నత స్థాయిలో సేవలు అందిస్తున్న పెద్దపల్లి జిల్లా ప్రతి ఉద్యోగులు ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వారి కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ శ్రీనివాస్, అర్బన్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, కొమురయ్య, ప్రవీణ్, రాజాప్రసాద్, శ్రీధర్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, అఖిల్ లు మరియు జిల్లా మహిళా విభాగం తరఫున అనిత, శిల్ప, సౌమ్యలు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో సమస్యల పరిష్కారం

**- ఏఎంసి గుమస్తా సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక**

**- అధ్యక్షులుగా కొలిపాక సాగర్ - ప్రధాన కార్యదర్శిగా ఆకుల సతీష్**

**పెద్దపల్లి, జనవరి 02 (జనంసాక్షి) :**
పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ గుమస్తా సంఘం నూతన కార్యవర్గాన్ని మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సభ్యులందరి ఏకాభిప్రాయం మేరకు కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు.గౌరవ అధ్యక్షులుగా మాజీ ఏఎంసీ చైర్మన్ జడల సురేందర్,గంట శ్రీనివాస్, కసనగొట్టు రత్నాకర్,అధ్యక్షులుగా కొలిపాక సాగర్,ఉపాధ్యక్షులుగా నర్ల గోపాల్ యాదవ్, నలువాల శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శిగా ఆకుల సతీష్,కోశాధికారిగా రేచవేణి ఓదెలు వీరితో పాటు,కార్యవర్గ సభ్యులుగా మొహమ్మద్ అలీ,రావుల గోపీ,పెరుక రాజేందర్,జక్కుల రాజేశం,తౌట్ తిరుపతి, గణబోయిన మల్లికార్జున్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ గుమస్తా సంఘం యొక్క లక్ష్యాలు మరియు భవిష్యత్తు కార్యాచరణ గురించి వివరించారు.గుమస్తాలందరి సమస్యల పరిష్కారం కోసం,అలాగే సంఘం యొక్క అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం సమిష్టిగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. గుమస్తాల హక్కుల పరిరక్షణ,వారి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు గుమస్తా సంఘ సభ్యులు,నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.కొత్త నాయకులకు పూలమాలలు వేసి,శాలువాలతో సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన నాయకత్వం ఆధ్వర్యంలో గుమస్తా సంఘం మరింత బలోపేతం అవుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్రామ అభివృద్ధి దేశానికి పట్టుకొమ్మ ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్



**సదా శివనగర్ జనవరి 2 (జనం సాక్షి)**
సదాశివ నగర్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్పంచులు అధికారులు పరిచయ వేదిక ఏర్పాటు చేశారు. సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి దేశానికి పట్టు కొమ్మని అన్నారు. గ్రామాల అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సర్పంచులకు పలు సూచనలు చేశారు. టీఎస్ బిపాస్ బిల్లులు కావాలంటే సర్పంచ్ ఉప సర్పంచ్ సంతకాలు చేస్తేనే నిధులు వస్తాయని తెలిపారు. అమలు చేసేటప్పుడు అధికారులతోని అడిగి తెలుసుకుని పనులు చేస్తే బాగుంటుందని అన్నారు. మండలంలోని అందరు అధికారులు వారు చేసే పదవి వారితోని వారు పరిచయం చేసుకున్నారు .ప్రతి అధికారి వారు చేసే పనులకు వారు చేసే పనుల గురించి సర్పంచులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆకుల సత్యనారాయణ, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎస్సై పుష్ప రాజ్, డాక్టర్ లు ఆస్మా ఆఫ్రిన్ ,సాయికుమార్, వ్యవసాయ అధికారి ప్రజాపతి, ఎంపీ ఓ సురేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 లో భాగంగా వివిధ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు..

**పెద్దపల్లి ఆర్టీవో రంగారావు**

**పెద్దపల్లి,జనవరి 02(జనంసాక్షి) :**
పెద్దపెల్లి జిల్లాలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పురస్కరించుకొని వివిధ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ఆర్టీవో రంగారావు తెలిపారు.శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 కార్యక్రమం లో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని వివిధ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ,రోడ్డు భద్రతపై అవగాహన ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఇండియా మిషన్ హై స్కూల్ ,మాస్టర్ మైండ్స్ స్కూల్ దొంగతుర్తి, నారాయణపూర్, సుల్తానాబాద్, జెడ్పిహెచ్ఎస్ నిట్టూర్, పెద్దపల్లి, క్రెసెంట్ స్కూల్, పెద్దపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మారం, ప్రాథమిక ఉన్నత పాఠశాల, రంగంపల్లి,పెద్దపల్లి పాఠశాలలలో విద్యార్థిని, విద్యార్థులకు సీటు బెల్టుపై అవగాహన కార్యక్రమం, సీటు బెల్టు పెట్టుకున్న వారికి శుభకాంక్షలు తెలియజేస్తు వారికి గులాబీ పువ్వులు అందజేయడం జరిగినది,పెద్దపల్లి ఆర్టిఏ కార్యాలయం లో రహదారి భద్రతా ప్రతిజ్ఞ లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ఆర్టీవో తెలిపారు.

## తప్పుల తడకగా కార్పొరేషన్ ముసాయిదా ఓటర్ల జాబితా..

**○ గతంలోనే అసంపూర్తిగా డివిజన్ల పునర్విభజన.. ○ అధికార పార్టీ నేతలు చెప్పినట్టే చేస్తున్న కార్పొరేషన్ అధికారులు.. ○ అధికార పార్టీ నేతల కోసం అహర్నిశలు కష్టపడుతున్న మున్సిపల్ ప్రధాన అధికారి.. ○ ఎన్నికల కమిషన్ స్పందించి ప్రధాన అధికారిని బదిలీ చేయాలి.. ○ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నగరపాలక సంస్థలో గతంలోనే డివిజన్ల పునర్విభజన అసంపూర్తిగా పూర్తయిందని, డివిజన్ పునర్విభజన ప్రక్రియను అధికార పార్టీకి అనుకూలంగా పూర్తి చేసిన యంత్రాంగం పునర్వి భజన సంబంధించి డ్రాఫ్ట్‌లో అనేక అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని, డ్రాఫ్ట్ సందరరేగా కేవలం ఎలక్ట్రోల్ బ్లాక్లను తీసుకొని విభజన చేయడంతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తున్నాయని, దీంతో క్షేత్రస్థాయి ఓట్ల ఆధారంగా డివిజన్లను పునర్విభజించారని, రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్‌లలో ఉన్న ఓటర్లకు చెందిన ముసాయిదా ఓటర్ల జాబితాను గురువారం రోజున అంతా తప్పుల తడకగా విడుదల చేసారని ఓటర్ల జాబితాను సవరించిన తర్వాతనే కార్పొరేషన్ లో ఎన్నికలు నిర్వహించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు.
2026 ఫిబ్రవరిలో రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపల్ కార్పొరేషన్ లలో ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర?యం వల్ల రామగుండం నగర పాలక సంస్థలోని 60 డివిజన్‌లకు చెందిన ఓటర్ల జాబితా ను కార్పొరేషన్ అధికారులు ముసాయిదా ఓటర్ల జాబితా పేరుతో జనవరి ఒకటిన విడుదల చేశారని, ఇట్టి జాబితాలో ఏమైనా పొరపాట్లు ఉంటే జనవరి 5 లోపు దరఖాస్తు ద్వారా కార్యాలయం లో ప్రజలు ఫిర్యాదు చేయాలని అధికారులు పేర్కొన్నారని ఆయన అన్నారు.శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాను 6వ డివిజన్ ను సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్,43వ డివిజన్ ఓటర్ల జాబితాను ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ముసాయిదాను పరిశీలించగా మరణించిన వారి ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారి ఓటర్లు,ఇతర డివిజన్ ప్రజల కొంతమంది ఓటర్ల వివరాలు వేయడంతో పాటు రెండు సార్లు నమోదు చేశారని, మహిళా ఫోటో ఉన్న ఓటరు పేరును పురుష ఓటరు గా నమోదైనాయని ఆయన పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో పరిశీలిస్తే ఇంకా చాలా మంది ఓటర్ల వివరాలు పొరపాట్లు వెల్లడి అయ్యే అవకాశం ఉందని అయన పేర్కొన్నారు. తప్పుల తడకగా ఉన్న ముసాయిదా ఓటర్ల జాబితా ను ఇంటింటికి వెళ్లి విచారణ జరిపి వాస్తవ ఓటర్ల వివరాలు నమోదు చేసిన తర్వాత నే కార్పొరేషన్‌లో ఎన్నికలు నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు ఎన్నికల సంఘాన్ని కోరారు.అధికార పార్టీ నేతలకు కొంతమంది ప్రధాన అధికారులు వంత పాడటం మానుకొవాలని ప్రధాన అధికారి అధికార పార్టీ నేతలా వ్యవహరిస్తున్న తీరు సిగ్గు చేటని త్వరలోనే ఎన్నికల కమిషన్‌ను కలుస్తామని రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని తప్పుల తడకగా ఉన్న ముసాయిదా ఓటర్ల జాబితాపై, డివిజన్‌ల పునర్విభజన పై ఫిర్యాదు చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# పట్టణ ఓటర్ జాబితా పై అభ్యంతరాలను తెలియజేయాలి

✧ 124 వార్డులలో 2 లక్షల 58 వేల 59 ఓటర్లతో డ్రాఫ్ట్ జాబితా సిద్ధం

✧ జనవరి 10న తుది ఓటర్ జాబితా ప్రచురణ

✧ పట్టణాలలో ఓటర్ జాబితా పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, జనవరి 02 (జనంసాక్షి) : పట్టణ డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో తెలియజేయాలని ×జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష× శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 మున్సిపాలిటీలు (పెద్దపల్లి మంథని, సుల్తానాబాద్) 1 మున్సిపల్ కార్పొరేషన్ (రామగుండం) కలిపి మొత్తం 124 వార్డులలో 2 లక్షల 58 వేల 59 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సిద్ధం చేశామని అన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు సరైన వార్డులో ఉందా లేదా చెక్ చేసుకోవాలని లేని పక్షంలో వెంటనే సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో తమ ఫిర్యాదు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జనవరి 10న పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటర్ జాబితా తయారీపై జనవరి 5న మున్సిపల్ కార్యాలయాల్లో, జనవరి 6న కలెక్టరేట్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహిళా సాధికారత కోసం ప్రతిఒక్కరు పాటుపడాలి

### సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ అరుణ




పెద్దపల్లి, జనవరి 02 (జనంసాక్షి) : ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ యొక్క సేవలు, మహిళా హక్కులు, ప్రభుత్వ పథకాలు వాటి వినియోగం, మాదక ద్రవ్యాల వల్ల జరుగుతున్న నష్టాలను తెలియజేయడం జరిగింది. అలాగే పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు,బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్లి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించడం జరిగింది. అలాగే అంగన్వాడీ సెంటర్ – 2లో అక్షరాభ్యాసం మరియు అన్నప్రాసన్నం కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధార రాజు కుమార్, పంచాయతీ సెక్రటరీ అజ్మీరా నందులాల్ నాయక్, అంగన్వాడీ కార్యకర్త బుచ్చమ్మ, కవిత, ఏఎన్ఎం డి. అరుంధతి, ఆశాలు కళావతి, స్వప్న, వార్డు మెంబర్లు తిరుపతి, లక్ష్మి గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుండారం రిజర్వాయర్ కు వెళ్లే డి 83 కెనాల్ ద్వారా నీటి అధిక ప్రవాహంతో రైతులకు సంబంధించిన దాదాపు 20 మోటార్లు చెడిపోయినాయి..



పెద్దపల్లి,జనవరి 02(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం సబితం గ్రామంలో శుక్రవారం గ్రామ రైతులు మీడియాతో మాట్లాడుతూ డి 83 కెనాల్ ద్వారా వచ్చే నీరు అధిక ప్రహంతో దాదాపు 20 మోటార్లు నీట మునిగాయని గుండారం రిజర్వాయర్ కు పంపే నీరును సంబంధిత అధికారులు తగ్గించాలని వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అన్నారు. సర్పంచ్ నూనె సరోజన-- రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే రైతులకు కష్టాలు తీరుతాయని తెలిపారు.

# ప్రణాళిక లేని అభివృద్ధి వద్దు

❑ తక్షణమే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేయాలి

❑ బీజేపీ నేత చిలారపు పర్వతాలు యాదవ్



పెద్దపల్లి,జనవరి 02(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణంలో మాస్టర్ ప్లాన్ లేకుండా కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడంపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు యాదవ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధిపై శుక్రవారం పెద్దపల్లిలో మీడియాతో మాట్లాడిన చిలారపు పర్వతాలు యాదవ్ మాస్టర్ ప్లాన్ అనేది రాబోయే 25-30 ఏళ్ల పట్టణ జీవనానికి బ్లూప్రింట్ అని,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పూర్తి కాకుండానే రోడ్లు వేయడం,వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి రావడం చూస్తుంటే ప్రజాధనం వృధా అవుతోందనే అనుమానం కలుగుతోందని ఆయన విమర్శించారు. పట్టణ అభివృద్ధి నిబంధనల ప్రకారం జనాభా అంచనా,భూమి వినియోగం,డ్రైనేజీతో కూడిన సమగ్ర మాస్టర్ ప్లాన్ తప్పనిసరి అని,మాస్టర్ ప్లాన్ లేకుండా పనులు చేసిన బాధ్యులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలో పెరుగుతున్న దోమల బెడదకు మురుగునీటి కాలువల వ్యవస్థ వైఫల్యమే ప్రధాన కారణమని,ఓపెన్ డ్రైయిన్లలో మురుగు నీరు నిల్వ ఉండడం వల్ల డెంగ్యూ వంటి ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు తీసుకుంటున్న చర్యలు తాత్కాలికానికే పరిమితమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శాశ్వత పరిష్కారం కోసం పూర్తి స్థాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ,సరిగ్గా డిజైన్ చేసిన కాలువలు తప్పనిసరని,మున్సిపల్ అధికారులు తక్షణమే మురుగునీటి కాలువల సమగ్ర సర్వే చేసి,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలని,ఇకపై ప్లాన్ లేని అభివృద్ధి వద్దు,ప్రజాధనం వృధా చేసే పనులు వద్దు అని హెచ్చరించారు.

# అన్ని గ్రామాల సర్పంచ్‌లను సన్మానించిన మార్కెట్ కమిటి చైర్‌పర్సన్



ఎల్లారెడ్డిపేట, జనవరి 02, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన 26 గ్రామాల సర్పంచ్‌లను మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ షేక్ సాబేర బేగం గౌస్ శుక్రవారం ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు జంగ శ్రీకాంత్‌రెడ్డి, గుంట చిన్న లక్ష్మి, సుడిది రాజేందర్, మర్రి నారాయణరెడ్డి, చెట్టిపల్లి బాలయ్య, మేడిపల్లి రవీందర్, కొంగరి కిష్టారెడ్డి, దరావత్ గణపతి, పొన్నాల తిరుపతిరెడ్డి, గుల్లపెల్లి లక్ష్మారెడ్డి, మెండె శ్రీనివాస్, ముత్యాల నారాయణ, గ్రామ సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, రవి గుప్తా, మేడిపల్లి దేవానందం, షకీల్‌లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీ నిలబెట్టుకోవడంలో విఫలం

○ ఎంఆర్‌పీఎస్ మండల ఇన్‌ఛార్జి అంబాల నరేష్ మాదిగ



పెద్దపల్లి,జనవరి 02(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లో పూర్తిగా విఫలమైందని ఎంఆర్‌పీఎస్ పెద్దపల్లి మండల ఇన్‌ఛార్జి అంబాల నరేష్ మాదిగ విమర్శించారు. శుక్రవారం పెద్దపల్లిలో మీడియాతో మాట్లాడిన ఆయన, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్‌ను రెట్టింపు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా, ఇప్పటికీ పెన్షన్ పెంపు విషయంలో జాప్యం చేయడంపై మండిపడ్డారు. చేయూత పెన్షన్ దారుల ఆగ్రహానికి గురికాకముందే రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే మేల్కోవాలని హితవు పలికారు. వృద్ధులకు రూ.4వేలు, వితంతువులకు రూ.4వేలు, గీత కార్మికులకు,బీడీ కార్మికులకు రూ. 4వేలు, మరియు వికలాంగులకు రూ.6వేల చొప్పున పెంచిన పెన్షన్ మొత్తాన్ని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.గత 20 నెలల బకాయిలను కూడా వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ చర్యలను తక్షణమే చేపట్టడం ద్వారానే ప్రభుత్వం వృద్ధులు, వితంతు వులు, వికలాంగుల అభిమానాన్ని చూరగొనగలుగుతుందని అంబాల నరేష్ మాదిగ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## జనవరి 7న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్



పెద్దపల్లి,జనవరి 02(జనంసాక్షి) : జనవరి 7న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లాఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న పీడియాట్రిక్, ఆప్తామాలజిస్ట్, రేడియాలజీ, సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబిబిఎస్), జనరల్ మెడిసిన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జనవరి 7న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999,9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డీజీపీ శివదర్‌రెడ్డిని కలిసిన ఐఎన్‌టీయూసీ చీఫ్ జనక్‌ప్రసాద్..





గోదావరిఖని, జనంసాక్షి : తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి.శివదర్‌రెడ్డి, అలాగే డీజీపీ (లా అండ్ ఆర్డర్ అండ్ లీగల్) మహేష్ భగత్‌ను తెలంగాణ రాష్ట్ర కనీస సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జనక్‌ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ నాయకులు ఆర్డీ చంద్రశేఖర్, వికాస్‌కుమార్‌యాదవ్ ఉన్నారు.



## బోధన్, సాలూర మండలాల్లో

# రోడ్డు భద్రత మాసోత్సవాలు

### అవగాహన కల్పించిన బోధన్ ఎంవీఐ శ్రీనివాస్

**బోధన్, జనవరి 2 ( జనంసాక్షి ) :**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని బోధన్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోధన్, సాలూర మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ మేరకు సాలూర మండల కేంద్రంలోని ప్రజ్ఞశ్రీ పాఠశాలలో, ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు. అనంతరం బోధన్ పట్టణంలోని వివేకానంద పాఠశాలలో సైతం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ చట్టపరంగా నేరమని, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి, సీటు బెల్టు ప్రమాదాలను ఎలా నివారిస్తుందో తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే గల ప్రమాదాలను మరియు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపితే గల చట్టపరమైన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ శ్రీ పాఠశాల కరస్పాండెంట్ రాజు, సాలూర మండల విద్యాశాఖ అధికారిని రాజీమంజుష, ఎంవీఐలు మణికాంత్, శ్రీనివాస్, వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ హరికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి బాటలో దుండ్రా పల్లి గ్రామం

## నూతన సర్పంచ్ చేతుల మీదుగా అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం

**బోయిన్ పల్లి జనవరి 02 (జనం సాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం దుండ్రపల్లి గ్రామం లో గ్రామాభివృద్ధే లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జంగం అంజయ్య ఆధ్వర్యంలో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామపంచాయతీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సీసీ రోడ్లు, తాగునీటి వసతులు, వీధిదీపాల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజయ్య మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తామని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో పారదర్శక పాలన అందిస్తామని, ప్రతి వార్డులో సమానంగా అభివృద్ధి జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కందుల గంగారెడ్డి , వార్డు సభ్యులు, ఎండి యూసుఫ్, మంద వెంకటేష్, పుష్పలత, వినోద, సుమలత, వంశీకృష్ణ, రమాదేవి, గ్రామ పెద్దలు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సర్పంచ్ సూచించారు.



# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం అభినందనీయం..

## సుందరగిరిలో ముగిసిన జాతీయ సేవా పథకం క్యాంపు..

**చిగురుమామిడి డిసెంబర్ 02 (జనంసాక్షి):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ వారిచే సుందరగిరి లో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం శీతాకాల శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకట రమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామంలో గత వారం రోజులుగా ఎన్ఎస్ఎస్ వాలెంటర్లు చేసిన సామాజిక సేవ కార్యక్రమాలను అభినందించారు. సుందరగిరి గ్రామంలో విద్యార్థులు నిర్వహించినటువంటి ఆరోగ్య శిబిరం చాలా విజయవంతమైనది అని, మెడికల్ క్యాంపు ద్వారా గ్రామ ప్రజలు వైద్య సేవలను ఉచితంగా పొందారని ప్రశంసించారు. విద్యార్థులు సామాజిక సేవలో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలను అలవర్చుకుంటారని, క్రమశిక్షణతో మెలుగు తారని వివరించారు. గ్రామ సర్పంచ్ శిరీష




మాట్లాడుతూ తమ గ్రామంలో గత ఏడు రోజులపాటు నిర్వహించిన సేవ కార్యక్రమాల వలన గ్రామ ప్రజలు ఎంతో లబ్ధి పొందారనీ విద్యార్థుల కృషిని అభినందించారు. మండల విద్యాధికారి పావని మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో తోడ్పడుతాయని తెలిపారు. గ్రామ ఉపసర్పంచ్ మెడబోయిన రాజు మాట్లాడుతూ వాలంటీర్లు వైకుంఠ ఏకాదశి నాడు చేసిన సేవను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇందిర నైనాదేవి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి, అధ్యాపక బృందం, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు, వాలంటీర్లు పాల్గొన్నారు.



## నిర్మాణంలో ఉన్న పల్లె దవాఖానాలను పరిశీలించిన అధికారులు

**శంకరపట్నం జనవరి 2 (జనంసాక్షి):**
శంకరపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్మాణం దశలో ఉన్న కేశవపట్నం, కన్నాపూర్, కాచాపూర్ సబ్ సెంటర్ల పురోగతిని శుక్రవారం జిల్లా ప్రోగ్రాం అధికారి టి స్వామి, క్వాలిటీ మేనేజర్ సాగర్, ఎన్ హెచ్ ఎం కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి పరిశీలించారు. మండల వైద్యాధికారి డా. శ్రావణ్ కుమార్ కు పలు సూచనలు చేసారు. దాదాపు నిర్మాణాలు పూర్తికావచ్చాయని త్వరగా నిర్మాణాలు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. వీరి వెంట పల్లెదవాఖానా డా. శ్వేత, హెల్త్ సూపర్వైజర్ అనిల్ వైద్య సిబ్బంది ఉన్నారు.

## సన్న ధాన్యానికి బోనస్ తో వ్యవసాయాన్ని పండగగా మార్చిన ప్రజా ప్రభుత్వం




**మంథని, (జనంసాక్షి) :** సన్న ధాన్యానికి బోనస్ తో వ్యవసాయాన్ని పండగగా మార్చిన ప్రజా ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలుపుతూ మంథని మండలంలోని కన్నాల లో రైతులు, కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య లు అన్నారు. గత ప్రభుత్వంలో వరి పంట వేస్తే ఉరి అన్న ప్రభుత్వం దానికి తోడు ప్రతి బస్తాకు రెండు మూడు కిలోల తరుగు తీస్తూ వ్యవసాయరే రైతులను నిలువు దోపిడీ చేస్తూ నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేని పేస్టో కమిటీ చైర్మన్ గౌరవ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇచ్చిన హామీ మేరకు సన్నధాన్యానికి రూ. 500 రూపాయలు రైతుల అకౌంట్లో బోనస్ డబ్బులు వేస్తూ రైతుల కళ్ళల్లో సంతోషాన్ని నింపుతున్న సందర్భంగా అలాగే కన్నాల గ్రామ ప్రజలు అడిగిన వెంటనే నాగారం ఎక్స్ రోడ్డు నుండి కన్నాల వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు రెండు కోట్ల 50 లక్షల రూపాయలు అలాగే కన్నాల మల్లెపెల్లి లింకురోడ్డు కోటి 80 లక్షల రూపాయలు, మొత్తం నాలుగు కోట్ల 30 లక్షల రూపాయల నిధులు రోడ్ల విస్తరణకు మంత్రి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ముసుకుల ప్రశాంత్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు పాపిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కావటి సమ్మయ్య యాదవ్, కావటి సందీప్ యాదవ్ బుధారపు రాజయ్య, నాంపల్లి వెంకటి, ఎన్ రెడ్డి బాలమల్లు, గ్రామ మహిళలు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పోలీసుల నిఘా

### అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులపై ఉక్కుపాదం మోపిన పోలీసులు : ఎస్ఐ ఆవుల తిరుపతి

**వీణవంక జనవరి 2 (జనంసాక్షి)**
వీణవంక కొండపాక, పోతిరెడ్డిపల్లి, హిమ్మత్‌నగర్ గ్రామాల శివార్లలో అక్రమంగా ఇసుక నిల్వ చేసి తరలించేందుకు సిద్ధంగా ఉన్నారనే సమాచారం మేరకు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన సుమారు 15 ట్రాక్టర్ల అక్రమ ఇసుక డంపులను వీణవంక పోలీసులు సీజ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇసుకను అక్రమంగా నిల్వ చేసి, రాత్రి వేళల్లో తరలించి అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. సీజ్ చేసిన ఇసుక డంపులకు సంబంధించిన పంచనామా నిర్వహించి, తదుపరి చట్టపరమైన చర్యల కోసం తహసీల్దార్ కార్యాలయానికి ఇసుక డంపులను అప్పగించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలు, రవాణాపై మైనింగ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, అట్టి వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ ఎవరైనా ఎంతటి వారైనా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే పనులు చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్య లను తీసుకుంటామని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడితే



కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పోలీసుల నిఘా కొనసాగుతుందని, ప్రజలు సహకరించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వాళ్ళ పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు.




## బోధన్ మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి

**బోధన్, జనవరి 2 (జనంసాక్షి) :** త్వరలో బోధన్ మున్సిపల్ ఎన్నికలు రానున్న సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఆశావహులు ఎన్నికలకు సన్నద్ధం కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ఎంపీఆర్ కార్యాలయంలో బోధన్ పట్టణ శాఖ సన్నాహక సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రతి ఇంటికి చేరేవిధంగా వివరించాలన్నారు. ఆయుష్ మాన్ భారత్, పి.ఎం.ఆవాస్ యోజన, ఉజ్వల గ్యాస్, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, జన్ ధన్ యోజన వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అభివృద్ధి ఆలస్యం వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని, బీజేపీ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపె లక్ష్యంగా అందరూ ఒక్కటై పని చేయాలని మేడపాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచందర్, జిల్లా కార్యదర్శి రాధక్క, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కామా రెడ్డి కవికి ప్రశంసలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 2 (జనంసాక్షి)** శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ గుర్తింపు పొందిన సాహితి సంస్థ నిర్వహించిన చిత్ర కవిత పోటీల్లో పాల్గొని కామారెడ్డి మండలం లింగాపూర్ కు చెందిన వైద్య.శేషారావు సమర్పించిన కవిత సృజ నాత్మక త ,బావస్ఫూర్తితో 20 స్థానం లో నిలిచినం దులకు ఆ సంస్థ కవి ముఖ చిత్రం తో కూడిన ప్రత్యేక ప్రశంస పత్రం అందిం చారు.జాతీయ కార్యదర్శి ఈశ్వరి భూషణం జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టర్.టి.పార్థసారధి ,సంస్థ ప్రతినిధుల కవిని ప్రత్యేకంగా అభినందించారు.



## నిజామాబాద్ కార్పొరేషన్ ఓటర్ల ముసాయిదా విడుదల..

**నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 2 జనంసాక్షి :** తెలంగాణా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి తేది: 01.01.2026 రోజున నిజాంబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 వార్డుల ఓటర్ల డ్రాఫ్ట్ జాబితాను నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ అడిషనల్ కమిషనర్ రవీంద్ర సాగర్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ తో కలిసి విడుదల చేసారు. ఈ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను మున్సిపల్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రదర్శించనున్నారు. ఓటర్ల జాబితాలో మొత్తం ఓటర్ల సంఖ్య

మొత్తం ఓటర్లు..344756

పురుషులు..165916

మహిళలు..178797

ఇతరులు..43

డివిజన్ లు..60 ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఇట్టి ముసాయిదా జాబితా పై సలహాలు, సూచనలు, అభ్యంతరాల 05.01.2026 న వివిధ రాజకీయ పార్టీ నాయకులతో మునిసిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ఈ నెల 10.01.2026 నాడు విడుదల చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు తెలిపారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ల ఫోరం ఎన్నిక



శంకరపట్నం జనవరి 2 (జనంసాక్షి): సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా కే చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా గొట్టె మధు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్ష కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చింతగుట్ట గ్రామ సర్పంచ్ కే చంద్రశేఖర్ రెడ్డిని సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా, మెట్టుపల్లి గ్రామ ఉపసర్పంచ్ గొట్టె మధును ఉప సర్పంచల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య, హుజురాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు ఆలయ కమిటీ చైర్మన్ కోరం రాజిరెడ్డి, ఆలయ కమిటి మాజీ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో

## భాగంగా కరీంనగర్ బస్ స్టాండ్ చౌరస్తాలో తనిఖీ

### కరీంనగర్ జిల్లా ఉప రవాణాశాఖ అధికారి పి.పురుషోత్తం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 02 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా ఉప రవాణాశాఖ అధికారి పి.పురుషోత్తం ప్రత్యక్ష పర్యవేక్షణ లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు 2026 కు సంబంధించిన రెండవ రోజు కార్యక్రమం కరీంనగర్ పట్టణ బస్ స్టాండ్ చౌరస్తాలో జరిగినది. ఈ కార్యక్రమం లో భాగం గా ఏభై వాహనాలను తనిఖీ చేయగా అందులో, 35 కార్ల డ్రైవర్లు సీట్ బెల్ట్ లను ధరించకపోవడం గమనార్హం. కారు ప్రమాదాల్లో సీటు బెల్ట్ ధరించనందుననే అధిక శాతం మంది డ్రైవర్లు మరణిస్తున్నందున వాహనాల డ్రైవర్ల కు సీటు బెల్టు ధరించడం పై అవగాహన కలిగించడంతో పాటు పువ్వులను ఇచ్చి చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమం లో డి.టి.ఓ శ్రీకాంత్ చక్రవర్తి, యమ్.వి.ఐ రవికుమార్, ఏ.యమ్.వి.ఐ హరిత లతో పాటు రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ నీలం సంపత్, రవాణాశాఖ సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ యస్.ఐ .ఆఫ్ పోలీస్ ప్రసాద్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బోధన్ ఏక చక్ర శివాలయ జాతరకు టెండర్లు ఆహ్వానం



**బోధన్, జనవరి 2 ( జనంసాక్షి ) :** ఫిబ్రవరిలో జరిగే బోధన్ ఏకచక్ర శివాలయం శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి రాములు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆలయంలో రంగులు వేయుట, సున్నాలు, లైటింగ్, డెకరేషన్, సౌండ్ సిస్టమ్, క్యూ లైన్, బారికేడ్లు, పూల అలంకరణ కోసం కొటేషన్లను ఆహ్వానించినట్లు ఆయన వివరించారు. ఆసక్తి గలవారు ఈనెల 11వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు బోధన్ శివాలయంలో తమ కొటేషన్లను అందించాలని ఆయన కోరారు. అదే రోజు మధ్యాహ్నం రెండు గంటలకు కొటేషన్లను తెరచి అర్హత గల వారికి టెండర్ ను అప్పగించడం జరుగుతుందని, టెండర్ పొందిన వారు సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి రాములు స్పష్టం చేశారు.

## ఉరి వేసుకుని మహిళా ఆత్మహత్య



శంకరపట్నం జనవరి 2 (జనంసాక్షి): శంకరపట్నం మండలం తాడికల్ కి చెందిన ముప్పు రాజమ్మ(53) అనే మహిళా ఆత్మహత్యకు పాల్పడింది. గత కొద్ది సం. రాలుగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ని సీలింగ్ ఫ్యాన్ కు చీర తో ఉరివేసుకొని మృతి చెందినట్లుగా మృతురాలు కుమారుడు ముప్పు కుమారస్వామి తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కేశవపట్నం ఎస్సై శేఖరెడ్డి పేర్కొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే మా లక్ష్యం

### నారాయణరావు

**గంభీరావుపేట జనవరి 2 (జనంసాక్షి):** రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ లక్ష్యమని రైతుల కష్టాలు చూసి మెరుగైన విద్యుత్తు అందించాలని లక్ష్యంతో ముచ్చర్ల గ్రామంలో నూతన ట్రాన్సారం సెస్ డైరెక్టర్ నారాయణరావు ఏ ఈ ఆనంద్ కుమార్ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ చేతుల మీదుగా సుమారు 6,34,746 విలువగల నూతన ట్రాన్సారం శుక్రవారం రోజు ఏర్పాటు చేశారు, దీనికిగాను రైతులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నారాయణరావుతోపాటు ఏ ఈ ఆనంద్, సర్పంచ్ ఉప సర్పంచ్ రైతులు పాల్గొన్నారు.



# పుర పోరుకు సిద్ధమవుతున్న నేతలు! చైర్మన్ గిరి పైన దృష్టి!




- ❍ ఎక్కువవుతున్న చైర్మన్ ఆశావహులు!
- ❍ ఇప్పటినుండే ప్రచారం షురూ!
- ❍ రిజర్వేషన్లపై ఉత్కంఠ!

**సుల్తానాబాద్,జనవరి 02(జనంసాక్షి) :**
ఎట్టకేలకు మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఇప్పటినుండే ఆశావాహులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో పడ్డారు. అన్ని పార్టీల నాయకులు మున్సిపల్ చైర్మన్ గిరిపై దృష్టి సారించి, ఎలాగైనా చైర్మన్ గిరిని కైవసం చేసుకోవాలనిఉవ్విళ్లూరుతున్నారు. రిజర్వేషన్లపై మల్లా గుల్లాలు పడుతున్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ లో 15 వార్డులు ఉన్నాయి. 15 వార్డులలో కాంగ్రెస్ బిజెపి బి ఆర్ఎస్ పార్టీల నేతలు ఇప్పటికే క్యాడర్ను సన్నద్ధం చేసుకొని సిద్ధంగా ఉండాలని సూచించడంతో ఆయా వార్డులలో ఆశావహులు ప్రచారం సైతం మొదలుపెట్టుకొని ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఇకపోతే చైర్మన్ గిరి కోసం కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పటికే తమ అభ్యర్థులను ఎలా గెలిపించుకోవాలన్నా పనిలో నిమగ్నం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుండి చైర్మన్ బరిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, బిరుదు సమత కృష్ణ, సాయిరి మహేందర్ పద్మ, అంతటి పుష్పలత, తదితరులు ఉండగా, బి ఆర్ఎస్ పార్టీ నుండి మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్, మాజీ కౌన్సిలర్ పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ముత్యం సునీత, విద్యార్థి జేఏసీ నేత మాజీ ఎంపీటీసీ సభ్యులు సూర శ్యామ్, తో పాటు ఇతరులు ఉండే అవకాశం ఉంది. బిజెపి పార్టీ కూడా చైర్మన్ గిరి పై గురిపెట్టి ఎలాగైనా దక్కించుకోవాలని తహతహలాడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. బిజెపి నుండి చైర్మన్ అభ్యర్థిగా రిజర్వేషన్ అనుకూలిస్తే మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ను రంగంలోకి దింపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇకపోతే అన్ని వార్డులలో త్రిముఖ పోటీ నెలకొనే పరిస్థితి ఉంది. కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ఎస్ తోపాటు బిజెపి కూడా అన్ని వార్డులలో పోటీ చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. ఇకపోతే ఇండిపెండెంట్ లు కూడా ఈసారి అన్ని వార్డులలో ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ఏదేమైనా మునిసిపల్ ఎన్నికల్లో రసవత్తర పోటీ ఉంటుందని అంచనాలు వేస్తున్నారు. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కువమంది యువత పోటీ చేసేందుకు ఆసక్తి కనపరుస్తుండడంతో, ఏ పార్టీలలో ఎక్కువ యువతకు కౌన్సిలర్ టికెట్లు ఇస్తారో వేచి చూడాల్సి ఉంది. యువత టికెట్ దక్కకపోతే ఇండిపెండెంట్గా రంగంలోకి దిగాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో కౌన్సిలర్ గా ఎన్నికై మాజీలుగా ఉన్నటువంటి వారు కూడా పోటీకి ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు.



## బ్యాంకులను పరిశీలించిన సీఐ సుబ్బారెడ్డి ఎస్సై చంద్రకుమార్

**సుల్తానాబాద్,జనవరి 02(జనంసాక్షి) :**
శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా శుక్రవారం సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఎస్సై చంద్రకుమార్ మండలంలోని బ్యాంకులను ఏటీఎంలను పరిశీలించారు. అంతేకాకుండా సీసీ కెమెరాలు పని విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

## కూచిపూడిలో శ్రీవాణి స్కూల్ విద్యార్థిని ప్రతిభ



**యైటింక్లయిన్ కాలనీ జనవరి 02 (జనంసాక్షి)**
భారత్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో హైదరాబాదులోని గచ్చిబౌలి క్రీడా మైదానంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో కాలనికి చెందిన శ్రీవాణి స్కూల్ విద్యార్థిని అత్యంత ప్రతిభ కనబరిచి గిన్నిస్ రికార్డు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్, హెచ్ఎం మానసలు తెలిపారు. ఈ విద్యార్థి ఇవానీ, మూడో తరగతి చదువుతున్నట్లు తెలిపారు. అత్యంత ప్రతిభ కనబరించిన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితోపాటు పలువురు అభినందించారు.



## క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

**ఎల్లారెడ్డిపేట, జనవరి 02, (జనంసాక్షి) :**
స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతికి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ను మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్రావు చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 11 నుండి 14వ తేది వరకు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్స్ క్లబ్ వ్యవస్థాపకులు మాద ఉదయ్ కుమార్, సభ్యులు ముద్రకోల దేవరాజు, ఎండి అఫ్రోజ్, ఎండి అస్లాం, మామిండ్ల సాయిభాను, కొడిమ్యాల సాయిరాం, ఎర్రవెల్లి వంశీ చారి, ఎండి ఇమ్రాన్, ఎండి సమీర్, ముద్దుల నవీన్, కొత్త అరుణ్, మంగురపు వెంకటేష్, పారిపెల్లి భాస్కర్లు పాల్గొన్నారు.

## సర్పంచ్ ట్రాక్టర్ డ్రైవర్ అయ్యాడు

### చెత్త ట్రాక్టర్ నడిపిస్తున్న సర్పంచ్

**ఎల్లారెడ్డిపేట, జనవరి 02, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని బుగ్గరాజేశ్వర తండా గ్రామపంచాయతీ చెత్త ట్రాక్టర్ను నడిపే డ్రైవర్ లేకపోవడంతో శుక్రవారం సర్పంచ్ అజ్మీర తిరుపతి నాయక్ ట్రాక్టర్ ద్వారా చెత్తను డంపియార్డ్కు తరలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవర్కు జ్వరం రావడంతో తానే చెత్త ట్రాక్టర్ నడిపినట్లు పేర్కొన్నారు. గ్రామంలో చెత్త, ప్లాస్టిక్ లేకుండా చేయడమే తన లక్ష్యం అని తెలిపారు.



## కార్పోరేషన్ ఎన్నికల్లో గులాబి జెండా ఎగురవేయాలి

- ❍ రామగుండం మాజీ శాసన సభ్యులు కోరుకంటి చందర్
- ❍ పట్టణంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 02 (జనంసాక్షి) :**
రామగుండం మునిసిపల్ కార్పోరేషన్లో గులాభి జెండా ఎగురవేయాలని మాజీ శాసన సభ్యులు కోరుకంటి చందర్ బీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం స్థానిక టీబీజీకెఎస్ కార్యాలయంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో గులాభి జెండాను ఎగురవేయాలని, అలాగే రాష్ట్రంలో రెండెళ్ల పాలనలో రేవంత్ చేసిన పరిపాలన గురించి ప్రజలకు వివరంగా తెలియజేయాలని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చారని వాటిని ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. అధికారం కోసం రేవంత్ ఎన్నికల్లో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా కాలాయాపన చేస్తున్నాడన విమర్శించారు. వారి తప్పులను కప్పిపుచ్చుకోవాడానికే కేసీఆర్పై నిప్పులు కక్కుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి ఎంటని ప్రశ్నిస్తే దొంగే దొంగ అన్నట్లు అభివృద్దిని వివరించకుండా అసత్యపు ఆరోపణలతో ప్రజలను మభ్య పెడుతున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్యపు ఆరోపణలను ఎప్పటికప్పుడు తిప్పి కొడుతూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ నెల 10లోగా రామగుండం కార్పోరేషన్ కార్యకర్తలతో ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కార్పోరేటర్లు కొంద్ర స్టాలిన్గౌడ్, మందల కిషన్ రెడ్డి, అంజలీదేవీ, బీఆర్ఎస్ నాయకులు మేడి సదానందం, గూడెల్లి రాంచందర్, పులి రాకేష్, దాసరి బాలరాజు, ముక్కెర మొగిలి, దాసరి రాజమౌళి, కుమార్నాయక్, బుర్ర ముత్యాలు, గొడిసెల రవీ, రాజేశం, పోయిల సంపత్, తీగల సుజాత, స్వరూప, రోజా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 18వ మెట్ల పడిపూజ

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 02 (జనంసాక్షి):**
పట్టణములోని ధర్మశాస్త్ర శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో 18వ మెట్టు సందర్భంగా బోయినపల్లి వరప్రసాద్ దంపతులు (మణి ఆర్ట్స్) పడిపూజ నిర్వహించారు. గురువారం రాత్రి ఆలయ గురుస్వామి అద్దెంకి సారంగాచారీ, ఆలయ అర్చకులు దేవ్ ప్రకాష్ పాండేలచే స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, 18మెట్లకు పూజలు నిర్వహించారు. వరప్రసాద్ 18సార్లు అయ్యప్ప మాల వేసుకోవడంతో దీంతో ఆలయంలో 18మెట్ల పడిపూజ చేసి నారికేళ స్వామిని తలపై పెట్టుకుని ప్రదక్షిణలు చేశారు. ఆనంతరం స్వాములు, భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అల్పహారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, బీ. శంకర్నాయక్, కండెం సురేష్, మారం కొమురయ్య, విష్ణు, దేవనపల్లి చక్రపాణి, బైరి నాగరాజు, తిరుపతి, కొండిల్ల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



# ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు..

◆ కన్నాలలో పుణ్య కార్యం.. ◆ పలు కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసిన దేవి లక్ష్మీనర్సయ్య..

గోదావరిఖని, జనంసాక్షి :

కనిపించని నాలుగో సింహస్వప్నం... డైనమిక్ పోలీస్ అధికారి ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి పుట్టిన రోజున పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో పలు నిరుపేద కుటుంబాలకు ఆపన్నహస్తం అందించారు. సామాజిక సేవా కార్యకర్త, లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత దేవి లక్ష్మీనర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పేదలకు బియ్యం పంపిణీ చేశారు. కన్నాల మొదటి వార్డు సభ్యురాలు కాసర్ల రాజేశ్వరి చేయూత అందించారు.దేవి లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి జనగణమనతో జమ్మికుంట కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పాడని గుర్తు చేశారు. న్యాయం కోసం పోలీసెస్టేషన్ కు వచ్చే ఎంతోమంది బాధితులకు కొండంత ధైర్యంగా నిలిచారన్నారు. ఆయన ఎక్కడ



విధులు నిర్వర్తించినా ఎక్కడ రాజీ పడకుండా అక్కడ ప్రజలు ప్రశాంతమైన జీవన విధానం ఉండేదన్నారు. ఆయన పుట్టిన రోజున ఇంతమంది పేదలకు బియ్యం అందించి వారి ఆకలి తీర్చడం గర్వంగా ఉందన్నారు. పటిష్టమైన పోలీస్ వ్యవస్థకు ఆయన ఒక అంబాసిడర్ అని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సెలింగ్..

గోదావరిఖని, జనంసాక్షి :

సింగరేణి రామగుండం-1 ఏరియాలో 'చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్'ను రామగుండం విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు శుక్రవారం ఆర్సీఓఏ క్లబ్‌లో నిర్వహించారు.క్వార్టర్‌లను అర్హత, గ్రేడ్, పదవీ, సినియారిటీ ప్రాతిపదికన ఇచ్చారు.కౌన్సెలింగ్‌లో మొత్తం 369 క్వార్టర్‌లకు గాను 103 మంది దరఖాస్తు చేసుకున్నారని సింగరేణి అధికారులు తెలిపారు.ముఖ్యఅతిథిగా ఆర్జీ-1 ఎస్ఓ టు జిఎం కే.చంద్రశేకర్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పి.ఓ.గణేష్, ఫిరోజ్‌ఖాన్, ఆఫీస్ సూపరింటెండెంట్ దేవాచారి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, ఈటల సాయికిరణ్, అనిల్‌కుమార్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ నివారణపై అవగాహన..

**గోదావరిఖని, జనంసాక్షి :**

ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ఈ మధ్య అధికంగా జరుగుతున్న సైబర్ ఫ్రాడ్‌లపై అవగాహనను పెంపొందించే కార్యక్రమంలో భాగంగా రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్‌లు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ బ్రాంచ్ డీఎస్పీ రంగారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు.డీఎస్పీ ప్రధానంగా ఫైనాన్షియల్ ఫ్రాడ్స్,నాన్ ఫైనాన్షియల్ ఫ్రాడ్స్ గురించి సమగ్రంగా వివరించారు.సోషల్ మీడియాను ఉపయోగించుకొని (ఒకరి పేరు చెప్పి ఇంకొకరు) ఇంపర్సోనేషన్ మోసం ఎలా జరుగుతుంది,ఫేక్ కస్టమర్ కేర్ నుండి ఫ్రాడ్ కాల్స్ ఎలా చేస్తారు, బెట్టింగ్, గేమింగ్ యాప్స్‌ని ఎలా డౌన్లోడ్ చేసుకోమని తొందరపెట్టేది, లోన్ ఏపీకే ఫైల్స్ పంపించి డౌన్లోడ్ చేసుకోమని అడిగే




విధానం గురించి, కేవైసీ అప్డేట్ చేసుకోమని చేసే ఫ్రాడ్ కాల్స్ గురించి, ఓటీపీ ఫ్రాడ్స్ గురించి, పార్ట్ టైమ్ జాబ్స్ మరియు వర్క్ ఫ్రం హోమ్, డేటా ఎంట్రీ జాబ్స్ గురించి వచ్చే ఫ్రాడ్ కాల్స్ గురించి, బిజినెస్ ఇన్వెస్ట్మెంట్, స్టాక్స్ అండ్ ట్రేడ్ గురించి వచ్చే ఫ్రాడ్ కాల్స్ గురించి, డేటింగ్ స్కామ్స్ గురించి సమగ్రంగా వివరించి అవగాహన కల్పించారు. బాగా చదువుకున్నవారు, టెక్నాలజీ మీద అవగాహన ఉన్నవారు, సాఫ్ట్వేర్ సృష్టికర్తలు ఫ్రాడ్స్టర్లుగా మారి ఈ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని పరిశోధనలో తేలినట్టు చెప్పారు. అయితే అంతే మొత్తంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, ఉన్నత పదవిలో ఉన్నవారు,గృహిణులు, విద్యార్థులు ఈ నేరగాళ్ల వలలో చిక్కుకుంటున్నారని చెప్పారు.అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు ఇటువంటి ఫ్రాడ్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుకోకుండా ఫ్రాడ్స్టర్ల బారిన పడితే వెంటనే అప్రమత్రం అయ్యి సకాలంలో (గోల్డెన్ పీరియడ్) 1930 కి ఫోన్ చేసి కేసు నమోదు చేసుకుంటే పోగొట్టుకున్న సొమ్మును పోలీస్ వారు తిరిగి రాబట్టడంలో సఫలమౌతారని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివరావు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళ వలన మోసపోయామని ప్రెస్టిజికీ పోకుండా తక్షణం సైబర్ క్రైమ్ పోలీస్ వారి సహాయం తీసుకోవాలన్నారు.విద్యార్థులు అందరూ సైబర్ సెక్యూరిటీ వాలంటీర్లగా ఉంటూ సైబర్ నేరాలను నివారించడంలో పోలీస్ వారికి సహకారం అందిస్తారని చెప్పారు.తదనంతరం సైబర్ క్రైమ్ బ్రాంచ్ ఎస్ఐ మారుతి అందరితో సైబర్ క్రైమ్ నివారణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఏఎన్ఓ లెఫ్టినెంట్ బి తిరుపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏం.నరేష్, డాక్టర్ డి.కిరణ్మయి, ఇతర అధ్యాపక మిత్రులు డాక్టర్ జి.శారద, డాక్టర్ జి.సుబ్బారావు, డాక్టర్ పి.శంకరయ్య,వి.ఆంజనేయులు,పి.శ్రీదేవి, డాక్టర్ ఏ.సురేష్, డాక్టర్ జి.రామకృష్ణ, డాక్టర్ బి.రవీందర్, డాక్టర్ కిరణ్‌కుమార్, ఎస్.సమత,జి.ప్రత్యూష ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్స్ పాల్గొన్నారు.అనంతరం సైబర్ సెక్యూరిటీపై ముద్రించిన పోస్టర్లు ప్రదర్శించారు.



## చికిత్స పొందుతూ వివాహిత మృతి..

**గోదావరిఖని, జనంసాక్షి :**

సుందిళ్ల గ్రామానికి చెందిన జనగామ కుమారి (35) గత నెల 29న తన కొడుకు శివమణితో కలిసి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు.తన అత్త ప్రభుత్వ హాస్పిటల్‌లో వుండగా చూడటానికి వచ్చిన అనంతరం ఇంటికిపోతూ..మార్కెట్‌కు కూరగాయలు తీసుకురావడానికి పోతుండగా వెనక నుండి టీఎస్02యూబీ-1893 ఆటో ఢీకొట్టింది.గోదావరిఖని బాపూజీనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ తూడి రాజు స్పీడ్‌గా..నిర్లక్షంగా నడిపి వెనక నుండి ఢీకొట్టాడు. కుమారి ఆమె కొడుకు కింద పడగా, కుమారికి తలకు బలమైన గాయమైంది.కుమారి కొడుకు శివమణికి ఎడమచేయి విరిగింది. వెంటనే కుమారిని గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుపోగా, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.శుక్రవారం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కుమారి మృతి చెందింది.కుమారి బావ జనగామ భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.కాగా, కుమారికి ఇద్దరు కుమారులు, భర్త ఉన్నారు.

## సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో.. బొగ్గు ఉత్పత్తి 101శాతం నమోదు..

### జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్..




**గోదావరిఖని, జనంసాక్షి :**

సింగరేణి ఆర్జీ-1 ఏరియాలో బొగ్గు ఉత్పత్తి.. ఉత్పాదకత 101శాతంగా నమోదైంది.సింగరేణి ఆర్జీ-1 కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీఎం డి.లలిత్‌కుమార్ ఉత్పత్తి.. ఉత్పాదకత వివరాలను వెల్లడించారు. గడిచిన 9 నెలలకు గాను అండర్ గ్రౌండ్ గనులు,భూఉపరితల గనుల్లో ఉత్పత్తి.. ఉత్పాదకతకు సంబంధించిన వివరాలను ఆయన వివరించారు.జీడీకే.1 అండ్ 3 ఇంక్లయిన్‌లో ఎస్‌డీఎల్ యంత్రం ద్వారా 1,50,800 లక్షల టన్నులకు గాను 1,12,216 టన్నులతో 74శాతంగా ఉత్పత్తి నమోదైందన్నారు.జీడీకే.2,2ఏ ఇంక్లయిన్‌లో ఎస్‌డీఎల్ యంత్రం ద్వారా 1,82,000 లక్షల టన్నులకు గాను 1,07,361 టన్నులతో 59 శాతంగా ఉత్పత్తి తీసిందన్నారు.జీడీకే.11వ ఇంక్లయిన్‌లో ఎల్‌హెచ్‌డీ ద్వారా 1,73,100 లక్షల టన్నులకు గాను 76,233 టన్నులతో 44శాతంగా నమోదైందని జీఎం వెల్లడించారు. జీడీకే.11వ ఇంక్లయిన్‌లో సీఎం (కంటిన్యూస్ మైనర్) ద్వారా 2,40,800 లక్షల టన్నులకు గాను 1,35,127 టన్నులతో 56శాతంగా ఉత్పత్తి నమోదైనందన్నారు.సీఎం-2 (కంటిన్యూస్ మైనర్) ద్వారా 2,25,700 లక్షల టన్నులకు గాను 1,70,802 టన్నులతో 76శాతంగా ఉత్పత్తి తీసిందన్నారు. మొత్తంగా 6,39,600 లక్షల టన్నులకు 3,82,162 టన్నులతో 60శాతంగా ఉత్పత్తి తీశామని జీఎం లలిత్‌కుమార్ పేర్కొన్నారు.అండర్ గ్రౌండ్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి 9,72,400 లక్షల టన్నులకు గాను 6,01,739 టన్నులతో 62శాతంగా ఉత్పత్తి సాధించిందన్నారు. జీడీకే.ఓసీపీలో సీఎం (కంటిన్యూస్ మైనర్) 23,30,000 లక్షల టన్నులకు గాను 23,61,232 టన్నులతో 101శాతంగా నమోదం చేయడం జరిగిందని జీఎం వెల్లడించారు.ఆర్జీ-1 ఏరియా అండర్‌గ్రౌండ్ గనులు, ఓసీపీ గనుల్లో 33,02,400 లక్షల టన్నులకు గాను 29,62,971 టన్నులతో 90శాతంగా బొగ్గు ఉత్పత్తి తీశామని జీఎం లలిత్‌కుమార్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఓ టు జీఎం కే.చంద్రశేఖర్, ఏజీఎం (ఐఈ) ఎ.ఆంజనేయులు, ఏసీఎంఓ, బి.అంబిక, డీజీఎం (సివిల్) కెడిఎన్ వరప్రసాద్, డీజీఎం (ఫారెస్ట్రీ) బి.కర్ణ, డీజీఎం (ఏరియా వర్క్‌షాప్) జితేందర్‌సింగ్, డీజీఎం (ఫైనాన్స్) ధనలక్ష్మిభాయి, డీజీఎం (ఎక్స్‌ప్లోరేషన్) టి.రమేష్, సెక్యూరిటీ ఆఫీసర్ ఎం.వీరారెడ్డి,పర్సనల్ జనరల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు, సీనియర్ పిఓలు శ్రావణ్‌కుమార్, హనుమంతరావు, ఎస్ఓఎం(క్వాలిటీ) బి.బ్రహ్మాజి, డీజీఎం (సీఎస్పీ) యస్.నారాయణమూర్తి, నూతనంగా ఎంపికైన ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.